చిరస్మరణీయుడు డాక్టర్ వైఎస్సార్



గన్నవరంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న పార్టీ నేతలు



పెనమలూరులో వైఎస్సార్ జయంతి వేడుకలు



నెప్పల్లిలో మహానేత జయంతి వేడుకల్లో పార్టీ శ్రేణులు

- ఘనంగా డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు
- నివాళులర్పించిన నేతలు, కార్యకర్తలు, ప్రజలు

గన్నవరం రూరల్: చిరస్మరణీయుడు డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్ సీపీ బీసీ విభాగం జిల్లా కార్యదర్శి సామల ఆంజనేయులు అన్నారు. బీబీగూడెం గ్రామ సెంటర్‌లో సోమవారం మహానేత డాక్టర్ వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజల గుండెల్లో శాశ్వత స్థానం ఏర్పరుచుకున్న మహనీయుడు వైఎస్.రాజశేఖరరెడ్డి అని పేర్కొన్నారు. ఉపసర్పంచి కాట్రు ధర్మారావు, తమ్మిశెట్టి జమీందార్ శ్రీనివాసరావు, కాటాబత్తుల వీర రాఘవయ్య, మాడపాటి శివనాగేశ్వరరావు, ముమ్మనేని శేషయ్య, సంజు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి కృషి

గన్నవరం: స్థానిక ఎస్సీ కాలనీలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యాన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మహానేత వైఎస్సార్ విగ్రహానికి గొల్లపూడి ఏఎంసీ మాజీ చైర్మన్ కొమ్మా కోటేశ్వరరావు(కోట్లు), జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌసాని, పార్టీ నేతలు మేచినేని బాబు, కాట్రు శేషు, నిడమర్తి రామారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం న్యాయవాది తిరివీధి వెంకయ్య, కలపాల డేవిడ్‌తో కలిసి పార్టీ నేతలు కేక్ కట్ చేశారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి వైఎస్సార్ చేసిన సేవలను నేతలు స్మరించుకున్నారు. పార్టీ క్రిస్టియన్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పోలిమెట్ల జయరాజు, జెడ్పీటీసీ సభ్యుడు కే సువర్ణరాజు, నిడమానూరు సర్పంచి శీలం రంగారావు, పార్టీ నేతలు తిరివీధి రంగారావు, ఆర్‌వీఆర్, సర్నాల ఆంజనేయులు, పాగోలు సురేష్, పేతురు, రాచేటి రూతమ్మ, వార్డు సభ్యులు చిమట శ్రీనివాసరావు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాచేటి మురళీ తదితరులు పాల్గొన్నారు. కేసరపల్లిలోని బీజేఆర్ నగరలో వైఎస్సార్ చిత్రపటానికి వైస్ ఎంపీపీ కాలగడ్డ శివనాగ రాజకుమారి, సర్పంచి చేబ్రోలు లక్ష్మీమానిక పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ గ్రామ అధ్యక్షుడు బొడ్డు ఆంజనేయవరప్రసాద్, పార్టీ నేతలు మేడూరి పుష్పనాథం, కాటూరి కిరణ్‌కుమార్, బండి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక రాయ్‌నగర్‌లో జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్ రాణి ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి నిర్వహించారు. పార్టీ మహిళా నాయకులు సూరెడ్డి మణిమ్మ, కురాటి అరుణకుమారి, పలువురు మహిళలు పాల్గొన్నారు.

కంకిపాడు: మండల కేంద్రమైన కంకిపాడులో వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద మహానేత జయంతి వేడుకలు జరిగాయి. మహానేత వైఎస్సార్ చిత్రపటానికి నేతలు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. జెడ్పీటీసీ సభ్యుడు బాకీ బాబు, ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్ మాదు వసంతరావు, కంకిపాడు ఉపసర్పంచి రాచూరి చిరంజీవి, కమ్మ, ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్లు రామినేని రమాదేవి, నందిపాటి బిందుమాధవి, నాయకులు మేదండ్రావు కుటుంబరావు, తంబాబత్తుల ఓంకారం, కొండవీటి వెంకట సుబ్బారావు, వీరంకి నరేష్, లంకా వెంకయ్య తదితరులు పాల్గొన్నారు. మండలంలోని నెప్పల్లి గ్రామంలో మహానేత జయంతి జరిగింది. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు కొండవీటి సత్యం, కె.గిరిబాబు, పోలిమెట్ల సురేష్‌బాబు, ఈడుపుగంటి రుద్రయ్య, టి.పండు, కరీముల్లా, నాగార్జున, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్ రాణి

రామవరప్పాడు: విజయవాడరూరల్ మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం మహానేత వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రసాదంపాడులో ఏఎంసీ మాజీ చైర్మన్ కొమ్మా కోటేశ్వరరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతిని నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు సువర్ణరాజు, ఎంపీపీ చెన్ను ప్రసన్నకుమారి, నాయకులు పాల్గొన్నారు. నిడమానూరులో సర్పంచి శీలం రంగారావు ఆధ్వర్యంలో జయంతిని నిర్వహించారు. ఎనికేపాడులో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచి రాచమళ్ల పూర్ణచంద్రరావు, నాయకులు మాదు శివరామకృష్ణ, ఎంపీటీసీ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

విజయవాడరూరల్: మహానేత వైఎస్సార్ 75వ జయంతి వేడుకలు సోమవారం పలు గ్రామాల్లో ఘనంగా జరిగాయి. నున్న గ్రామ వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో చెరువు సెంటర్ వద్ద వైఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపీపీ, వైఎస్సార్ సీపీ నాయకుడు యర్కారెడ్డి నాగిరెడ్డి మాట్లాడుతూ పేద వర్గాలకు సంక్షేమ పథకాలను అమలు చేయడం, ఆరోగ్య శ్రీ పథకం, రైతులకు వ్యవసాయ రుణాలు అందించడం, ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించడం వంటి ఎన్నో కార్యక్రమాలను వైఎస్సార్ ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. గ్రామ పార్టీ కన్వీనర్ పోలారెడ్డి చంద్రారెడ్డి, ఉప సర్పంచి కలకోటి బ్రహ్మానందరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు బొంతు సరోజిని, పోలారెడ్డి ప్రసాద్‌రెడ్డి, ప్రత్తిపాటి రవీంద్ర, వార్డు మెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు. పాతపాడు గ్రామంలో పార్టీ నాయకుడు కలపాల అబ్రహం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. పి.నైనవరం గ్రామంలో వైఎస్సార్ సీపీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు హుస్సేన్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి. అంబాపురంగ్రామంలో గ్రామ పార్టీ కన్వీనర్ నల్లమోతు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వైఎస్.రాజశేఖరరెడ్డి జయంతి కార్యక్రమం జరిగింది. గ్రామ పార్టీ కోకన్వీనర్ తోడేటి బెంజిమెన్, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ఉయ్యూరు బస్టాండు సెంటరులో కేక్ కట్ చేస్తున్న పార్టీ శ్రేణులు

ఉయ్యూరు: మహానేత వైఎస్సార్ జయంతిని ఉయ్యూరు పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బస్టాండు సెంటరులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ అబుకలాం, మున్సిపల్ వైస్ చైర్మన్ సోలే సురేష్‌బాబు, కౌన్సిలర్లు గోన మదన్, ఎంఏ బేగ్, రాజులపాటి చిన్ని, నాయకులు జంపాన కొండలరావు, అబ్దుల్ సద్దాం, బాబ్జీ, సంజయ్ తదితరులు పాల్గొన్నారు. కలవపాములలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ చీలి కల్పన, సర్పంచ్ పొనుగుమాటి బాలస్వామి, పార్టీ శ్రేణులు పాల్గొని నివాళులర్పించారు.

పెనమలూరు: పేద ప్రజల గుండెల్లో మహానేత వైఎస్సార్ చిరస్థాయిగా నిలిచిపోయారని కానూరు మాజీ సర్పంచి, వైఎస్సార్ సీపీ నాయకుడు దేవభక్తుని సుబ్బారావు అన్నారు. కానూరులో సోమవారం వైఎస్సార్ జయంతి సందర్భంగా మహానేత విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ పాలనలో బడుగు బలహీన వర్గాలు, విద్యార్థులు, రైతులకు ఎంతో మేలు జరిగిందని తెలిపారు. పార్టీ నేతలు వల్లభనేని మణికంఠ, మతిన్, వరప్రసాద్, వాహెబ్, సైకం చినబాబు, చాన్‌బాషా, పఠాన్ అహ్మద్, సిద్దిఖ్, గుల్జార్ అన్వర్ పాల్గొన్నారు. యనమలకుదురు డొంక రోడ్డులో వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెలగపూడి వరప్రసాద్, ఫజులుల్‌హక్, వీరబాబు, కర్రా ఆదిశేషారావు, వినోద్, ఎండీ.ఇంతియాజ్ పాల్గొన్నారు. పోరంకిలో పార్టీ మండల ఎస్సీ సెల్ కన్వీనర్ నల్లమోతు జీవన్ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి జరిగింది. అలాగే పెనమలూరు గ్రామ సర్పంచి లింగాల భాస్కరరావు ఆధ్వర్యంలో మహానేత జయంతిని ఘనంగా చేశారు. గ్రామ మాజీ సర్పంచి కిలారు వెంకటేశ్వరరావు నేతృత్వంలో గ్రామంలో వైఎస్సార్ జయంతి జరిగింది. సొసైటీ మాజీ అధ్యక్షుడు కొల్లపల్లి వెంకటేశ్వరరావు, మరీదు విజయ్‌కుమార్, కంచర్ల సుధీర్, వెలివెల శ్రీనివాస్ పాల్గొన్నారు. గోసాల గ్రామంలో మండల పార్టీ కన్వీనర్, గ్రామ సర్పంచి సంగెపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు చేశారు.

డాక్టర్ వైఎస్సార్ తాడిగడప మున్సిపాలిటీ బీజేఆర్ నగర్‌లో సోమవారం మహానేత వైఎస్.రాజశేఖరరెడ్డి జయంతి జరిగింది. మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తాడిగడప ఇంజినీరింగ్ కాలేజీ వద్ద జరిగిన జయంతి కార్యక్రమంలో బీసీ సంఘ నాయకుడు బొర్రా కృష్ణ, మాజీ కృపల్లి శ్రీనివాసరావు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.

ఉంగుటూరు: మండలంలోని పలు గ్రామాల్లో మహానేత వైఎస్సార్ జయంతిని సోమవారం నిర్వహించారు. పొట్టిపాడులో ఎంపీపీ వడ్లమూడి సరోజిని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. అలాగే తేలప్రోలులో వింత శ్రీనివాసరెడ్డి, రామిరెడ్డి, విశ్వనాథపల్లి రవికుమార్ యూత్, సర్పంచి దిబోర, పెద్ద అవుటపల్లిలో సర్పంచి తిరుపతమ్మ వైఎస్సార్‌కు నివాళులర్పించారు.

హనుమాన్‌జంక్షన్ రూరల్: స్థానిక విజయవాడరోడ్డులో వైఎస్సార్ సీపీ మండల కమిటీ ఆధ్వర్యాన సోమవారం నిర్వహించిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో మహానేత చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పార్టీ మండల అధ్యక్షుడు నక్కా గాంధీ, పీఏసీఎస్ చైర్మన్ దయాల విజయనాయుడు, ఎంపీపీ యర్రగొర్ల నాగేష్, జెడ్పీటీసీ సభ్యురాలు కొమరవల్లి గంగాభవాని, పార్టీ నాయకులు పాల్గొన్నారు. అలాగే వైఎస్సార్ సీపీ సీనియర్ నేత డాక్టర్ దుట్టా రామచంద్రరావు, ఆయన తనయుడు రవిశంకర్ మహానేత విగ్రహానికి నివాళులర్పించారు. వేలేరు, వీరవల్లి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పార్టీ నాయకులు పాల్గొన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందూరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు.



బీబీగూడెంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు



కంకిపాడులో మహానేత చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



ఉప్పలూరులో మహానేత జయంతి వేడుకల్లో ప్రజాప్రతినిధులు

కంకిపాడు: మండలంలోని ఉప్పలూరు గ్రామంలో సోమవారం మహానేత వైఎస్సార్ జయంతి జరిగింది. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు బాకీ బాబు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మాదు వసంతరావు, మండల నేత పి రామకోటేశ్వరరావు, సర్పంచి లాం సోనియా, ఎంపీటీసీ సభ్యులు లాం పార్వతి, నాయకులు పాల్గొన్నారు. ఈడుపుగల్లు, మంతెన, ప్రొద్దుటూరు, బోసుబొమ్మలో మహానేత విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి, కేక్ కట్ చేశారు. కుందేరు గ్రామంలో జరిగిన వేడుకల్లో ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ నందిపాటి బిందుమాధవి, స్థానిక నాయకులు కలకోట లక్ష్మీవరప్రసాద్‌రెడ్డి, నరేష్‌రెడ్డి పాల్గొన్నారు.



ప్రసాదంపాడులో వైఎస్సార్ జయంతి వేడుకల్లో పార్టీ శ్రేణులు



పాతపాడు గ్రామంలో వైఎస్సార్ జయంతి వేడుకలు



కానూరులో మహానేత విగ్రహానికి నివాళులర్పిస్తున్న పార్టీ నేతలు

ఉప్పలూరులో వైఎస్సార్ సీపీ బ్యానర్ చించివేత

కంకిపాడు: మహానేత వైఎస్సార్ జయంతి సందర్భంగా సోమవారం ఉప్పలూరు గ్రామంలోని శివాలయం ప్రధాన సెంటరులో వైఎస్సార్ సీపీ కార్యకర్తలు మహానేతను స్మరిస్తూ బ్యానర్ ఏర్పాటుచేశారు. గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త, స్థానిక నేతల ప్రోద్బలంతో బ్యానర్‌ను అంతా చూస్తుండగానే చించేసి పారిపోయారు. అయితే వైఎస్సార్ సీపీ శ్రేణులు తిరిగి బ్యానరు ఏర్పాటుచేశారు. అలాగే ఈడుపుగల్లు వైఎస్సార్ సీపీ యువత ఎస్సీ ఏరియాలో ఏర్పాటుచేసిన బ్యానర్‌ను పంచాయతీ కార్యదర్శి సయ్యద్ తొలగించి పంచాయతీ కార్యాలయానికి తరలించారు. విషయం తెలిసి ఫోన్‌లో సంప్రదించిన పార్టీ యువతతో ఒత్తిడి ఉందని అందుకే తీసేశానంటూ చెప్పుకొచ్చారు. అయితే విషయం పూర్తి స్థాయిలో రాజకీయంగా వెళ్తుందని గ్రహించిన ఆయన చివరికి బ్యానర్‌ను తొలుత ఏర్పాటుచేసిన ప్రదేశంలో కాకుండా మరో చోట ఏర్పాటు చేసుకోవాలని తిరిగి ఇచ్చారు.



ఉప్పలూరులో టీడీపీ కార్యకర్త చింపిన బ్యానర్

నూతన చట్టాలపై అవగాహన సదస్సు

గన్నవరం: బాలల హక్కుల సంరక్షణ కోసం చట్టాలను సక్రమంగా అమలు చేయాలని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఏపీ డీపీఓ నోడల్ ఆఫీసర్ టీజీ పద్మావతి సూచించారు. స్థానిక ఎస్టీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ బాలలు, మహిళల రక్షణ కోసం కేంద్రం కొత్త చట్టాలను తీసుకువచ్చిందన్నారు. ఈ చట్టాల ద్వారా బాలల హక్కులకు భంగం కలిగించిన, బాల్య వివాహాలు చేసిన, మహిళల అక్రమ రవాణా, లైంగిక నేరాలకు పాల్పడిన కఠినంగా శిక్షించడం జరుగుతుందన్నారు. నూతన చట్టాలపై ప్రజల్లో మరింత చైతన్యం తీసుకురావాలని కోరారు. డీసీపీఓ మనీష, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగ పద్మావతి, చైల్డ్ హెల్ప్‌లైన్ ప్రతినిధి పి.నాగరాజు, ఎల్‌పీఓ శైలజ, పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పద్మావతి

సేవా సదనం నిర్మాణానికి రూ. 50 వేలు విరాళం

గన్నవరం: స్థానిక పాతగన్నవరంలోని శ్రీలక్ష్మీ తిరుపతమ్మ ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న సేవా సదనం నిర్మాణానికి హైదరాబాద్‌కు చెందిన పొట్ల శ్రీహరి, శ్రీలక్ష్మి దంపతులు రూ. 50 వేలు విరాళం ఇచ్చారు. ఈ మేరకు విరాళం నగదును సోమవారం ఆలయ కమిటీ అధ్యక్షుడు జాస్తి శ్రీధర్‌కు అందజేశారు. జాస్తి మాట్లాడుతూ.. సేవా సదనం నిర్మాణానికి భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమవంతు సాయం అందించడం అభినందనీయమన్నారు. త్వరితగతిన సేవా సదనం నిర్మాణం పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురానున్నట్లు తెలిపారు. పలువురు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



విరాళం నగదు అందజేస్తున్న దాతలు

ఎన్టీఆర్ పశువైద్య కళాశాలలో క్రీడా సంబరాలు



క్రీడా జ్యోతిని వెలిగిస్తున్న అసోసియేట్ డీన్ కిషోర్

గన్నవరం: మండలంలోని కేసరపల్లిలో ఉన్న ఎన్టీఆర్ పశువైద్య కళాశాలలో వార్షిక క్రీడా సంబరాలు సోమవారం ప్రారంభమయ్యాయి. వేడుకలను కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పీవీఎస్ కిషోర్ క్రీడా జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అనంతరం జరిగిన క్రీడా పోటీల్లో కళాశాల విద్యార్థులే కాకుండా బోధన, బోధనేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ...ఈ నెల 12వ తేదీన జరగనున్న కళాశాల వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ క్రీడా సంబరాలు నిర్వహించినట్లు తెలిపారు. స్టూడెంట్స్ అఫైర్స్ ఆఫీసర్ డాక్టర్ బీ సుబ్రహ్మణేశ్వరి, ప్రొఫెసర్ డాక్టర్ సీహెచ్ వెంకటశేషయ్య, వ్యాయామ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ బీ కృష్ణదీపిక తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌శాఖ ఆకస్మిక తనిఖీలు



సమీక్ష చేస్తున్న అధికారుల బృందం

ఉయ్యూరు: విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ అధికారులు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మండలంలోని గృహ, వ్యవసాయ, వాణిజ్య సముదాయాల విద్యుత్ సర్వీసులను తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా రూ. 8.19 లక్షలు అపరాధ రుసుము వసూలు చేశారు. విద్యుత్ శాఖ విజిలెన్స్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన తనిఖీల్లో ఈఈ డి.కృష్ణనాయక్, విజిలెన్స్ ఈఈ కె.వెంకటేశ్వర్లు 36 బృందాలుగా అధికారులు విడిపోయి తనిఖీలు చేపట్టారు. 2,385 గృహ, 88 వాణిజ్య సర్వీసులను తనిఖీ చేశారు. విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరమని అన్నారు. తనిఖీల్లో ఉయ్యూరు డీఈఈ ఎంవివి.రామకృష్ణ, ఉయ్యూరు రూరల్ ఏఈ సత్యనారాయణ, పలువురు విద్యుత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్లుప్తంగా

చెత్త తరలింపునకు ప్రత్యేక చర్యలు



నున్న(విజయవాడ రూరల్): గ్రామాల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అధికారులు చెత్త తరలింపునకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా పంచాయతీ అధికారి శివప్రసాద్ యాదవ్ ఆదేశాల మేరకు గ్రామాల్లో ప్రతి రోజూ తడి, పొడి చెత్తను ప్రత్యేక వాహనాల ద్వారా సేకరించి డంపింగ్ యార్డులకు తరలిస్తున్నారు. డ్రైనేజీ కాల్వలు శుభ్రం చేయడం లాంటి పనులు ప్రతి రోజూ నిర్వహిస్తున్నారు. చెత్తను జన నివాసాలకు దూరంగా డంప్ చేస్తున్నారు. అసరమైన చోట దోమల పాగింగ్ నిర్వహించడం జరుగుతుంది. ముఖ్యంగా మేజర్ గ్రామ పంచాయతీల్లో ప్రతి రోజూ వైద్య సిబ్బంది ప్రజల ఆరోగ్య పరిస్థితితులపై సర్వే నిర్వహిస్తూ ప్రభుత్వానికి రిపోర్టులను పంపుతున్నారు. నున్న గ్రామంలో పారిశుద్ధ్య పనులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి జీటీవి.రమణ తెలిపారు.

పేరంటాలమ్మ హుండీ ఆదాయం రూ. 6.60 లక్షలు



రామవరప్పాడు: శ్రీ వెంకమ్మ పేరంటాలమ్మకు భక్తులు హుండీల ద్వారా కానుకల రూపంలో సమర్పించిన ఆదాయం రూ. 6.60 లక్షలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి పి.లోకేశ్వరి తెలిపారు. రామవరప్పాడులోని పేరంటాలమ్మ ఆలయంలో సోమవారం దేవదాయ శాఖాధికారి కొప్పిశెట్టి నాగరాజు పర్యవేక్షణలో హుండీలను లెక్కించారు. ఈ సందర్భంగా ఈఓ లోకేశ్వరి మాట్లాడుతూ 3 నెలల 18 రోజులకు గానూ ఆలయ ప్రాంగణంలోని హుండీలను లెక్కించగా రూ. 6.60 లక్షలు ఆదాయంతో పాటు 13 గ్రాముల బంగారం, 1.400 కేజీల వెండి వచ్చినట్లు వివరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బోయిన భాను ప్రదీప్, ధర్మకర్తల మండలి సభ్యులు వేమినేని రజిత, దొండపాటి అచ్యుతరావు, సేవాదళ్ సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీరామలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



పెనమలూరు: యనమలకుదురు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీపార్వతీ సమేత శ్రీరామలింగేశ్వర స్వామివారి దేవస్థానంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉదయం ఆరు గంటలకు రుద్రాభిషేకం, ఎనిమిది గంటలకు ఏకాదశ రుద్రాభిషేకం చేశారు. అనంతరం స్వామివారికి విశేష అలంకరణ చేశారు. ఆలయ ముఖ్య అర్చకుడు జీఆర్‌వీ సాగర్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం ఆరు గంటలకు భజన కార్యక్రమం జరిగింది.

రేపు హుండీ లెక్కింపు..

ఆలయంలో ఈ నెల 10వ తేదీన హుండీ లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ గంగాధరరావు తెలిపారు. భక్తులు స్వామివారికి సమర్పించిన కానుకలను బుధవారం ఉదయం 10 గంటలకు భక్తుల సమక్షంలో హుండీలు తెరిచి లెక్కిస్తామన్నారు. ఆసక్తి గల భక్తులు ముందుగా ఈఓను సంప్రదించి లెక్కింపులో పాల్గొనవచ్చని సూచించారు.

కొత్తపేటలో అంగన్‌వాడీ కేంద్రం అభివృద్ధి



గన్నవరం: స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా స్థానిక కొత్తపేటలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని అభివృద్ధి చేసేందుకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ, బీపీసీఎల్-ఏఎఫ్ఎస్ సంస్థలు ముందుకు వచ్చాయి. అంగన్‌వాడీ కేంద్రం పరిసరాలను శుభ్రం చేయడంతో పాటు భవనానికి రంగులు వేసి ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దారు. ఈ మేరకు ఆధునీకరించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని సోమవారం ఏవియేషన్ ప్రతినిధులు సందర్శించారు. ఏవియేషన్ ఆఫీసర్ డి.కనగరాజన్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్‌లో భాగంగా ఈ నెల 1 నుంచి 15వ తేది వరకు అంగన్‌వాడీ కేంద్రంలో అభివృద్ధి పనులు నిర్వహించనున్నట్లు చెప్పారు. అసిస్టెంట్ ఏవియేషన్ ఆఫీసర్ సిహెచ్. చంద్రబాబు, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ పి. వెంకటలక్ష్మి, సూపర్‌వైజర్ నాగ పద్మావతి, అంగన్‌వాడీ కార్యకర్త కె.మరియకుమారి పాల్గొన్నారు.